## కేటీఆర్ కోలుకోవాలని పూజలు



కేటీఆర్ కోలుకోవాలని పూజలు చేస్తున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్

సిరిసిల్ల టౌన్, మార్చి 14: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జ్వరం నుంచి త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ గురువారం జిల్లా కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజానాయకుడు కేటీఆర్ త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు మట్టె శ్రీనివాస్, స్వామి, రాజు, నవీన్, శ్రావణ సుజిత్, నరేశ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీగా వినోద్‌కుమార్‌ను గెలిపించాలి

కోనరావుపేట, మార్చి 14: రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని యువజన విభాగం మండలాధ్యక్షుడు ముప్పుం జీవన్‌గౌడ్ అన్నారు. కోనరావుపేటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రానికి కేసీఆరే శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు. గతంలో ఎంపీగా వినోద్‌కుమార్ ఉన్నప్పుడు గ్రామాల్లో ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. ఇక్కడ మండల నాయకులు గంగసాని రమణారెడ్డి, చక్రాల వేణు, కాసర్ల రాజు, చీటినేని శివతేజరావు ఉన్నారు.

### రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

ముస్తాబాద్, మార్చి 14: కాంగ్రెస్ ప్రభుత్వం రజక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని రజక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ ప్రభుతాన్ని గురువారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిత్యం సేవలందించే మా సామాజిక వర్గాన్ని విస్మరించడం చాలా బాధాకరమన్నారు.

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

- కలెక్టర్, ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
- ఎన్నికల వ్యయ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి
- వ్యయ వివరాలు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, మార్చి 14 : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు తమ విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే పార్లమెంటు ఎన్నికలను భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత భారత ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మనం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొనవద్దని స్పష్టం చేశారు. సీ విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నంబర్, ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని అనుసరించి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నగదు, ఇతర ఆభరణాలు సీజ్ చేసినపుడు తప్పనిసరిగా వీడియో పుటేజీ తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత రూ.50 వేలకంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకుని, వీడియో తీసి పంచనామా చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ మహేందర్‌రెడ్డి, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలికులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్, వీడియో సర్వేలైన్స్, వీడియో వ్యూయింగ్ టీమ్, అకౌంటింగ్ టీమ్, అసిస్టెంట్ ఎక్స్‌పెండేచర్ అబ్జర్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

### మహిళలు ఆర్థికంగా ఎదగాలి

వేములవాడ రూరల్, మార్చి 14 : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపార అభివృద్ధికి అందించే పలు పథకాలను మహిళలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. వేములవాడ మండలం అనుపురంలో నాబార్డు ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంయుక్తంగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ, మిల్లెట్స్ తయారీ శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ గౌతమితో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, స్వశక్తి మహిళా సంఘాలు సబ్సిడీ రు ణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టెయిలరింగ్‌లో శిక్షణ పొందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో శేషాద్రి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శివకల్యాణమహోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, మార్చి 11 : ఈనెల 27 నుంచి 31 వరకు రాజన్న ఆలయంలో జరిగే శివకల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారుల సమావేశంలో అన్నారు. గురువారం ఆలయ అతిథిగృహంలో వారు ఆలయ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. గురువారం 28న జరిగే శివ కల్యాణ మహోత్సవానికి అధికసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఉచిత స్టడీ మెటీరియల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల, మార్చి 14 : డీఎస్సీ2024 దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉచిత స్టడీ మెటీరియల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 7 వేల మంది ఎస్జీటీలు, మూడు వేల మంది స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఒక్కొక్కరికి దాదాపు రూ.1500 విలువ గల బుక్ ఫండ్, స్టడీమెటీరియల్ ఖర్చును అందించనున్నట్లు వెంకటస్వామి వివరించారు. అర్హులైన అభ్యర్థులు www.tsbcstudycircle.cgg.gov.in ఆన్‌లైన్ ద్వారా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థుల తల్లిదండ్రుల సంవత్సరాదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని బీఎడ్, టెట్‌లో సాధించిన మార్కుల వివరాలను నమోదు చేయాలని సూచించారు. వివరాలకు 08723-223004, 9381888746 నంబర్లలో సంప్రదించాలని వెంకటస్వామి సూచించారు.

### వినియోగదారులు హక్కులు తెలుసుకోవాలి

కలెక్టరేట్, మార్చి 14 : వినియోగదారులు తమ హక్కులను తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సిరిసిల్ల వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. అనంతరం సిరిసిల్ల వినియోగదారుల సంఘం బాధ్యులు వినియోగదారుల రక్షణ చట్టం-2019 అంశాలపై వివరించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేందర్‌రెడ్డి, వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శుక్లాలు ఉన్నారు.

### చెరువును కాపాడాలని వినతి

ముస్తాబాద్, మార్చి 14: తెర్లుమద్ది గ్రామంలోని మోత్కులకుంట (రాగంకుంట) చెరువును కొందరు పూడ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ చెరువును కాపాడాలని సేవాలాల్ తండా రైతులు గురువారం తహసీల్దార్ సురేష్‌కు వినతిపత్రం సమర్పించారు. కొందరు రాజకీయ నాయకుల అండతో కుంటను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కుంటను పూడ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని తహసీల్దార్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

### విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

ముస్తాబాద్, మార్చి 14: చదువుకున్న పాఠశాలపై అభిమానంతో మండలంలోని బందనకల్‌కు చెందిన మొగిలిపువ్వు సత్యం 33 మంది పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశాడు. గురువారం పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో అందించాడు. సత్యంను ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీసీ స్టడీసర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి అభినందించారు.

### విహారయాత్రలో వృద్ధులు

సిరిసిల్ల రూరల్, మార్చి 14: సిద్దిపేటలోని కొమటిచెరువును తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వయోవృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులు సందర్శించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం సహకారంతో విహారయాత్ర కోసం తరలివెళ్లారు. వృద్ధులు కోమటి చెరువు, పార్కులో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్, కోఆర్డినేటర్ మమత,వెంకటేశ్,సిబ్బంది ఉన్నారు.

### శ్రీమల్లికార్జున స్వామి కల్యాణం

ముస్తాబాద్. మార్చి 14: తెర్లుమద్ది గ్రామంలోని గాయత్రీ గుట్టపై వెలిసిన మల్లికార్జున స్వామి కల్యాణాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం శ్రీమల్లికార్జున స్వామి కేతమ్మ మ్యాడలమ్మ కల్యాణం, నాగవెల్లి పట్నం, ఒగ్గు కథ, ఒడిబియ్యం కార్యక్రమాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణానికి శ్రీకృష్ణయాదవ సంఘం సభ్యులు రూ.5016 అందించారు. మాజీ ఎంపీపీ లక్ష్మీకిషన్‌రావు అన్నదానం చేశారు.

### మద్యం మత్తులో పోలీస్‌స్టేషన్ ఎదుట యువకుడి వీరంగం

తెలంగాణ చౌక్, మార్చి 14 : సిరిసిల్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట బుధవారం అర్ధరాత్రి ఓ వ్యక్తి మద్యం మత్తులో వీరంగం చేశాడు. ఈ మేరకు కామారెడ్డి జిల్లా మద్దునూర్ మండలానికి చెందిన జైపాల్ ఆర్టీసీ బస్సులో నుంచి సిరిసిల్ల పోలీస్ స్టేషన్ ఎదుట దిగాడు. మద్యం మత్తులో బట్టలు పూర్తిగా విప్పి తిరుగుతూ, బూతులు తిడుతూ నానా హంగామా చేశాడు. పోలీస్ అధికారులు అతడిని సముదాయించి, మత్తు దిగిన అనంతరం కౌన్సెలింగ్ ఇచ్చి స్వగ్రామానికి పంపించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 3,552 మంది విద్యార్థులు హాజరు





చిన్నబోనాల గురుకులం హాస్టల్ నుంచి ఇంటికి బయలుదేరుతున్న విద్యార్థులు

తెలంగాణ చౌక్, మార్చి 14: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసినట్లు డీఐఈవో సీహెచ్ మోహన్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 18 పరీక్షా కేంద్రాల్లో 3,677 మంది విద్యార్థులకు 3,552 మంది విద్యార్థులు (జనరల్ విభాగంలో 2,352మంది, ఒకేషనల్ విభాగంలో 300మంది) హాజరు కాగా రెండు విభాగాల్లో కలిపి 125 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. నేటితో ద్వితీయ సంవత్సరం పరీక్షలు ముగిసినట్లు వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగినట్లు డీఐఈవో మోహన్‌కుమార్ వెల్లడించారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు

రుద్రంగి, మార్చి 14: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో చక్రవర్తుల పురుషోత్తమాచార్యుల ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములు, గ్రామస్తులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, నాయకులు దర్శించుకొన్నారు. ఇక్కడ అయ్యప్ప సేవ సమితి సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## రోడ్ల అభివృద్ధికి 850 కోట్లు

- మంజూరు చేసిన కేంద్రసర్కారు

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో 31 రాష్ట్ర రహదారుల విస్తరణ, ఆధునికీకరణ పనుల కోసం కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ రూ.850 కోట్లు మంజూరు చేసింది. సెంట్రల్ రోడ్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఎఫ్ఐ) కింద రాష్ట్రానికి నిధులు కేటాయించింది. ఈ నిధులతో 31 రహదారులను 435.29 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. దీనివల్ల రాష్ట్రంలో స్థానిక పర్యాటకం, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. జిల్లాలవారీగా సుమారు 31 సింగిల్ లేన్ రోడ్లను డబుల్ లేన్ రోడ్లుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించిన ఆర్అండ్‌బీ శాఖ, నిధుల కోసం ఇటీవలే కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించింది.

డబుల్ లేన్‌గా ప్రతిపాదించిన రోడ్ల వివరాలు :

సిరిసిల్లలో పెద్దమ్మస్టేజ్-లింగన్నపేట్ రోడ్డు, ముస్తాబాద్-రాజక్కపేట్ రోడ్డు వయా మోహినికుంట, మద్దికుంట.

జగిత్యాల జిల్లా ధర్మపురిలోని రాయపట్నం-కోదాడ రోడ్డు

## అన్నపూర్ణ ఆయకట్టుకు నీరందించాలి

- ఎస్సారార్ నుంచి ఎత్తిపోయకుంటే మహాధర్నా
- ఎండిన పంట ఎకరానికి రూ. 80 వేల పరిహారమివ్వాలి
- సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, మార్చి 14: ఎస్సారార్ రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసి అన్నపూర్ణ ప్రాజెక్టు ఆయకట్టు భూములకు నీరందించాలని సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్కారు స్పందించకుంటే రైతులతో కలిసి మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. గురువారం ఇల్లంతకుంట బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎస్సారార్, అన్నపూర్ణ రిజర్వాయర్లు ఇల్లంతకుంట మండల పరిధిలోనే ఉన్నా ఇక్కడి రైతాంగానికి సాగునీరివ్వడంలేదని ఆరోపించారు. పంట పొలాలు ఎండిపోయి రైతులు కన్నీళ్లు పెడుతున్నా సర్కారు కనికరించడంలేదని దుయ్యబట్టారు. ఎస్సారెస్పీ నుంచి ఎల్ఎండీ, తోటపల్లి ప్రాజెక్టుల ద్వారా హుస్నాబాద్, జనగామ, సూర్యాపేట వరకు నీళ్లు తరలించి అన్నపూర్ణ రిజర్వాయర్‌ను ఎండబెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎమ్మెల్యే కవ్వంపల్లికి విన్నవించినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించాలని కోరారు. ఎండిన పంటలు ప్రతి ఎకరానికి రూ.80 వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు రైతు రాజ్యం తెస్తామని చెప్పి కరువును తెచ్చారని ఎద్దేవా చేశారు. రెండు రోజుల్లో ఎస్సారార్ నుంచి నీళ్లు ఎత్తిపోయాలని కోరారు. ఇక్కడ గజ్జెల రాజశేఖర్, బిల్లవేని పర్శరాం, కిష్టయ్య, ఎండీ సాదుల్, ఎండీ సలీం, కున నరేశ్, ర్యాగటి రమేశ్, మురళీ, పండుగు నారాయణ, లక్ష్మణ్, తిరుపతి ఉన్నారు.

## జాతర కమిటీ సభ్యులకు సన్మానం



ఫెస్టివల్ కమిటీ సభ్యులను సన్మానించిన ఆలయ ఈవో కృష్ణప్రసాద్

వేములవాడ టౌన్,మార్చి 14 : రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించిన మహాశివరాత్రి జాతర విజయవంతానికి కృషిచేసిన జాతర కమిటీ సభ్యులందరికీ గురువారం రాజన్న ఆలయ అతిథిగృహంలో ఈవో కృష్ణప్రసాద్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఇక్కడ ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్, ఏఈవోలు జయకుమారి, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈవో సీసీ ఎడ్ల శివసాయి ఉన్నారు.

## హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా

- ఎంపీటీసీ రమేశ్‌పై కేసు నమోదుపై బీఆర్ఎస్ నాయకుల నిరసన





నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

చందుర్తి,మార్చి 14: రాష్ట్ర ప్రభుత్వ హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులతో ప్ర జాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో పార్టీ నేతలు మాట్లాడారు. ప్రభుత్వ హామీలపై ప్రశ్నించిన లింగంపేట ఎంపీటీసీ రమేశ్‌రావుపై కేసు పెట్టడం హేయమైన చర్యని మండల బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డా రు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఫే స్‌బుక్ వేదికగా ప్రశ్నించిన లింగంపేట ఎంపీటీసీ రమేశ్‌పై కేసు నమోదు చేయ డం శోచనీయమన్నారు. ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్యరమేశ్, వైస్ఎంపీపీ అబ్రహం, యువజన నాయకులు రాజు, ప్యాక్స్ చైర్మ న్లు కిషన్‌రావు, తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పెంటయ్య, మాజీ ఏఎంసీ చైర్మ న్లు, డప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, మాజీ సర్పంచులు కరుణాకర్, సర్పంచ్ ఆనంద్, కొమ్ము రమేశ్, గంద్ర లక్ష్మణరావు, కోఆప్షన్ సభ్యులు కమలాకర్, విజయ్, మహేశ్, శ్రీకాంత్, ఎల్లయ్య, పోతరా జు నాగేశ్, మోహన్, రవి ఉన్నారు.

### ముదిరాజ్ సంఘ సభ్యుల నిరసన

ముస్తాబాద్, మార్చి 14: ముదిరాజ్ సంఘానికి సర్కారుకు కేటాయించిన స్థలాన్ని సంఘం పెద్దమనుషులు తమదేనని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని సంఘం సభ్యులు ఆరోపించారు. గురువారం ముస్తాబాద్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొర్రాయిపల్లెకు వెళ్లే దారిలో 1980లో అప్పటి ప్రభుత్వం ముదిరాజ్ సంఘానికి సర్వే నంబర్ 984/1 టూ 8లో 13.39 ఎకరాలు కేటాయించిందన్నారు. అప్పుడు ఎనిమిది మంది సంఘం పెద్ద మనుషుల పేరిట తాత్కాలికంగా రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. ఇప్పుడు వాళ్లు ఈ స్థలం మాదేనని అంటున్నారన్నారు. దీనిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

### రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

ముస్తాబాద్/వేములవాడ/గంభీరావుపే ట/బోయినపల్లి, మార్చి 14: కాంగ్రెస్ ప్రభు త్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### ప్రమాదంలో యువకుడి దుర్మరణం

సిరిసిల్ల రూరల్, మార్చి 14: తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన మిడిదొడ్డి పవన్(20) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. బుధవారం రాత్రి తంగళ్లపల్లి మండలం పాపయ్యపల్లెలో ఓ వివాహ వేడుకకు పవన్ తన స్నేహితులతో కలిసి వెళ్లారు. రాత్రి తిరుగు ప్రయాణంలో గ్రామ శివారులోని మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి, పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో పవన్ అక్కడిక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు స్నేహితులు రాజు, అఖిల్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని సిరిసిల్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌కు తరలించారు. కాగా పవన్ ఇంటర్ పూర్తి చేసి, ఇంటి వద్దనే ఉంటున్నాడు. పవన్‌కు తండ్రి బాలరాజు, తల్లి కనకవ్వ, సోదరులు ప్రశాంత్, మహేశ్ ఉన్నారు.

### విద్యా సామగ్రి పంపిణీ

సిరిసిల్ల టౌన్, మార్చి 14: గోపా పట్టణాధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ ఎంపీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. 35 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్‌తోపాటు పెన్నులను పంపిణీ చేశారు. ఇక్కడ గోపా జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌గౌడ్, కోశాధికారి బాలాగౌడ్, ఉపాధ్యక్షుడు కృష్ణప్రసాద్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, నాగరాజుగౌడ్, ముత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పలు గ్రామాల్లో పర్యటన
- మరిమడ్లలో ఎరువుల గోదాం ప్రారంభం

కోనరావుపేట, మార్చి 14: ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట, కొండాపూర్, నిమ్మపల్లి, కొలనూర్, నాగారంతోపాటు మరిమడ్ల గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం నిర్మించిన ఎరువుల గోదాంలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చామని, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. కొలనూర్ జడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రాజకీయాలకు అతీతంగా సహకార అభివృద్ధి : కొండూరి**

దేశంలోనే సహకార సంఘాలు రాజకీయాలకు అతీతంగా బలోపేతమయ్యాయని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మరిమడ్లలో ప్రాథమిక సంఘం ఆధ్వర్యంలో ఎరువుల గోదాంను నిర్మించగా ఆయన హాజరై మాట్లాడారు. ఇప్పటికే పెట్రోల్ బంకులు, గోదాం నిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్స్ వంటి వాటిని నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ నేతృత్వంలో సహకార సంఘాల అభివృద్ధికి మంచిపట్టు లభించిందన్నారు. గతంలో కేంద్ర సహకార లాభాదేవీలు రూ.400 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.6500 కోట్లకు పెరిగిందని స్పష్టం చేశారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు నర్సయ్య, రామ్మోహన్‌రావు, వైస్ చైర్మన్ భూంరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు, సీఈవో కేశవులు తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేట మండలంలోని మరిమడ్లలో ఎరువుల గోదాంను ప్రారంభిస్తునన జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ కుమార్
- జర్నీ టూ స్పేస్ పేరిట కార్యక్రమం





మాట్లాడుతున్న ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్‌కుమార్

కలెక్టరేట్, మార్చి 14 : విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్‌కుమార్ ఆకాంక్షించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, ప్లానెటరీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'జర్నీ టు స్పేస్' పేరిట కార్యక్రమాన్ని జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాలు, ప్రభుత్వ, పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నిర్వహించగా, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్‌కుమార్ మాట్లాడారు. కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్-1, గగన్‌యాన్ తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. చంద్రయాన్-3లో భాగంగా వివిధ దశలు, తయారీ విధానం, రాకెట్ ప్రయోగాలు తదితర అంశాలను వెల్లడించారు. ఇస్రో ఆధ్వర్యంలో చేపట్టనున్న 'యువిక-2024' పోటీపై రఘునందన్‌కుమార్ వివరించారు. జిల్లా నుంచి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని వాటికి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఈవో రమేశ్‌కుమార్, జీసీడీవో పద్మజ, డీఎస్‌వో దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

### అమ్మ ఆదర్శ కమిటీలతో మౌలిక వసతుల కల్పన

కలెక్టరేట్, మార్చి 14 : 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'లతో ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతికుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లాల కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలకు 'అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ'లను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఎస్ కలెక్టర్లను ఆదేశించారు. సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, డీఈవో రమేశ్, డీఆర్డీవో శేషాద్రి, సీపీవో శ్రీనివాసచారి, డాక్టర్ వినోద్, రఘుబాబు,అధికారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KNR సుభాష్‌నగర్‌లోని పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (డిగ్రీ & కంప్యూటర్ నాలెడ్జ్), ఫార్మాసిస్ట్, డిఫార్మసీ/బీఫార్మసీ, నర్సింగ్ స్టాఫ్ (ANM/GNM) కావలెను. స్వయంగా సంప్రదించగలరు. NTK-317415

CHANGE OF NAME

★I, SYED MISBHA UDDIN, R/o. 7-3-29, Kashmeergadda, Karimnagar, TS, have Changed My Name as SYED MISBAH UDDIN, S/o. Syed Moizuddin. NT-328406

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

91827 77194

PUBLIC NOTICE

This is to inform to the public at large that our Corporation **proposed to sanction a Term Loan of Rs. 270.00 lakhs (Rupees Two Crores Seventy lakhs Only) to M/s. VRR Rice Mill a Sole proprietary concern of Sri Banda Mallesham** for setting up a 4 TPH Rice Mill Unit situated at Sy. Nos. 290A/Aa/4, 290A/Aa/5, 290A/AAa2/1. 290B/A/4. 290B/A/5 & 290B/AA/3, Vemulawada Village & Mandal, Rajanna Siricilla District under General Loan Scheme. The Loan is secured by following properties.

COLLATERAL SECURITY:

ITEM NO. I:

**Smt. Banda Lavanya, W/o. Sri Banda Mallesham** is offering Freehold interest in land admeasuring Ac. 39.50 Guntas or 4779.50 sq.yds covered by Sy. Nos. 290A/అa/4, 290A/అa/5, 290A/అa2/1, 290B/అ/4, 290B/అ/5 & 290B/అ/3, (Corresponding to previous Survey Nos. 290A/అa/2, 290A/అa/3, 290A/అa2, 290B/అ/2, 290B/అ/3 & 290B/అ/2 prior to the NALA Conversion) situated at Vemulawada Municipality, Vemulawada Village & Mandal, Rajanna Siricilla District as collateral security. The Surety is claiming title to the above property by virtue of Regd. Sale Deed Doc. No.03/2021, dated 05.01.2021 (Tahsildar & Jt-SRO Vemulawada), Regd. Sale Deed Doc. No.133/2021, dated 19.03.2021 (Tahsildar & Jt-SRO Vemulawada), Regd. Sale Deed Doc. No.134/2021, dated 19.03.2021 (Tahsildar & Jt-SRO Vemulawada), Regd. Sale Deed Doc. No.479/2021, dated 03.09.2021 (Tahsildar & Jt-SRO Vemulawada).The property is Presently commonly bounded by **North:** Road, **South:** Land of Goskula Kanakavva, **East:** Land of Banda Mallesham, **West:** Vemulawada to Chekkapally Road (80 feet Wide Road).

ITEM NO. II:

**Sri Banda Mallesham, S/o. Sri Kondaiah** is offering Free hold interest in Land and Building bearing H.No.7-5-127/C, with land admeasuring 240.00 sq. yds covered by Sy No. 1374/1 situated within the limits of Municipality Vemulawada, Vemualawada Village and Mandal, Rajanna Sircilla District as collateral security. The Surety is claiming title to the above property by virtue of Regd. Sale Deed Doc. No.5931/2013, dated 09.10.2013 (Jt SRO Vemulawada) and Regd. Rectification Deed Doc. No. 4195/2015, dated 10.09.2014 (Jt-SRO Vemulawada) The property is bounded by Presently **North:** Open Land of Banda Mallesham, **South:** 18 feet Wide Road (Proposed to 30 feet Wide Road), **East:** 33 feet Wide Road (Proposed to 40 feet Wide Road). **West:** Open Land of Banda Mallesham.

Hence, any person/institution, banks, having any claim/right/interest or any objections for mortgage of the above property in favour of our corporation shall inform to the undersigned in writing with the documentary proof/evidence within 7 days of this notice. Otherwise it shall be deemed that the above properties are free from encumbrance. charges, adverse claims and the Corporation will proceed further with the equitable mortgage transaction. Please note that objections received after the said notice period are not at all binding on the Corporation.

Date: 14-03-2024 Sd/- ASST. GENERAL MANAGER

A.P. STATE FINANCIAL CORPORATION

Opp: Dist. Collectorate Complex, KARIMNAGAR. (0878) 2243662, Cell: 88972 55433